క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరికలు



పార్టీలో చేరిన వారితో బొత్సఝాన్సీ, ఆనంద్ కుమార్, శ్రీధర్

విశాఖ విద్య: జీవీఎంసీ 52వ వార్డు పరిధిలోని కరాసకు చెందిన వివిధ పార్టీల నేతలు గురువారం వైఎస్సార్‌సీపీ చేరారు. వైఎస్సార్ సీపీ విశాఖ పార్లమెంట్, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స జాన్సీ, ఆడారి ఆనంద్ కుమార్‌లు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామన్నారు.

ఓటరు జాబితా పరిశీలన



ఓటర్ల వివరాలు తెలుసుకుంటున్న బీఎల్‌వోలు

సింథియా : జీవీఎంసీ 40వ వార్డు పరిధిలోని పలు పోలింగ్‌బూత్‌ల పరిధిలో ఓటరు జాబితా పరిశీలన చురుగ్గా సాగుతోంది. 150 పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్ల జాబితాపై గురువారం బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి వివరాలు పరిశీలించారు. మృతి చెందిన, వలస వెళ్లిన, వివాహమై వేరే ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లను గుర్తించారు. కార్యక్రమంలో కొటాన రవి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

గ్రామ ముఖద్వారం ప్రారంభం



వాయుపుత్రకాలనీ గ్రామ ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : జీవీఎంసీ 59వ వార్డు పరిధి వాయుపుత్రకాలనీ, చైతన్యనగర్ కొండప్రాంతంలోని నూకాంబిక అమ్మవారి ఆలయవార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ దర్శించుకున్నారు. అనంతరం కొండదిగువన వాయుపుత్రకాలనీలో స్థానికులు ఏర్పాటు చేసిన గ్రామ ముఖద్వారాన్ని ఆడారి ఆనంద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్, 60వ వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్, వాయుపుత్రకాలనీ గ్రామ పెద్దలు దాడి ర్గారావు, బుల్లిబాబు, గణపతి, పార్టీ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, సంపత్, ధనలత, ఎం.పెంటారావు పాల్గొన్నారు.

షిర్డీ సాయికి ప్రత్యేక పూజలు



మంత్రపుష్ప పూజల్లో పాల్గొన్న భక్తులు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు ఏపీఎస్ ఈబీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం బాబావారికి పంచామృతాలతో అర్చకులు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం పంచహారతులు ఇచ్చారు. భక్తులంతా సమూహికంగా సాయి సంకీర్తన ఆలపించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు విళ్ల సత్యనారాయణ రావు, కోశాధికారి సుబ్బారావు, కమిటీ సభ్యులు రాజు, వెంకటేశ్వర రావు, భూలోక్, కిశోర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు



బొత్స ఝాన్సీ, ఆనంద్‌కుమార్‌కు బొత్తాయి పండ్ల దండతో స్వాగతం పలుకుతున్న అభిమానులు





కరపత్రాలు పంపిణీ చేస్తున్న బొత్స ఝాన్సీ, ఆడారి ఆనంద్ చిత్రంలో మేయర్ హరివెంకట కుమారి, ఇస్త్రీ చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బొత్స ఝాన్సీ, ఆడారి

ప్రచార హోరు



ప్రచారంలో అభిమానుల కోలాహలం

- ఎన్‌ఏడీలో బొత్స ఝాన్సీ, ఆనంద్ కుమార్ విస్తృత ప్రచారం
- బంగారమ్మ,దుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- క్రైస్తవ, ముస్లిం సంఘాల ఆశీస్సులు
- హారతులతో ఘన స్వాగతం

విశాఖ విద్య: పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స ఝాన్సీ, ఆడారి ఆనంద్ కుమార్ గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. జీవీఎంసీ 52వ వార్డులో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వార్డు అధ్యక్షులు జియ్యని మారుతి, జియ్యాని విజయ్ ఆధ్వర్యంలో సాగిన ప్రచారంలో బొత్స ఝాన్సీ, ఆడారి ఆనంద్‌కుమార్‌లకు అడుగడుగునా ప్రజలు సాదర స్వాగతం పలికారు. ముందుగా కరాస దుర్గాలమ్మ–బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీసులు తీసుకున్నారు. అనంతరం క్రైస్తవ, ముస్లిం సంఘాలు ప్రత్యేక ప్రార్థనలు చేసి, వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఆ తరువాత పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వెంటనడవగా ప్రచారంలో ముందుకు సాగారు. బొత్స ఝాన్సీ ,ఆనంద్ కుమార్‌కు పార్టీ కార్యకర్తలు, అభిమానులు బత్తాయి పండ్లు, పూలతో తయారుచేసిన భారీ గజమాలను క్రేన్ సాయంతో వేసి సత్కరించారు. ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన బొత్స ఝాన్సీ, ఆనంద్ కుమార్‌లకు మహిళలు అడుగడుగునా హారతులు పట్టి.. ఎన్నికల్లో విజయం సాధించాలని దీవించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమనియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా తాను.. విశాఖ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బొత్స ఝాన్సీని గెలిపించాలని ఆడారి ఆనంద్ కోరారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.కృష్ణ, విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్‌ఏ రెహమాన్, కో ఆబ్జర్వర్లు పేడాడ రమణకుమారి, పీలా ఉమారాణి పాల్గొని కరపత్రాలు ఇంటింటికీ పంపిణీ చేశారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మద్దతు పలికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వెదుళ్ల శ్రీను, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్‌చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ సీనియర్ నాయకులు, ఆర్పీలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సంఘీభావం ప్రకటించిన క్రైస్తవ సంఘాల సభ్యులతో డిప్యూటీ మేయర్ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ



ప్రచారంలో జగన్ మోహన్ రెడ్డి ఫొటోలతో మహిళలు

ఘనంగా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

మల్కాపురం : వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆవిర్భవ దినోత్సవాన్ని జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెం వుడాకాలనీలో గురువారం ఘనంగా నిర్వహించారు. ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ ద్వారా అనిల్ కుమార్ పారిశ్రామిక ప్రాంతంలో పలువురు నిరుద్యోగులకు భారీ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను కల్పించారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దాడి సత్యనారాయణ, గుంట సుందర్‌రావు యూనియన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పీవీ సురేష్

నేటి నుంచి సత్తెమ్మతల్లి పండగ మహోత్సవం



సత్తెమ్మ తల్లి

విశాఖ విద్య: ఎన్‌ఏడీ కాకానినగర్‌లోని సత్తెమ్మతల్లి అమ్మవారి పండగ మహోత్సవం శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఉదయం 7.30గంటలకు సత్తెమ్మతల్లి వేపచెట్టుకు పసుపు కుంకుమలు చూపించి పంచామృతాలతో అభిషేకం నిర్వహించనున్నారు. సాయంత్రం 4గంటలకు అమ్మవారికి దీపాలంకరణ ఉంటుంది. 30న అమ్మవారికి పసుపు కుంకుమలతో అభిషేకం, సాయంత్రం 3గంటల నుంచి ఊరేగింపు ఉంటుంది. 31న పండగ మహోత్సవంలో భాగంగా అమ్మవారి ఘటాలు ఊరేగింపు, సాయంత్రం 4గంటలకు పరస మహోత్సవం నిర్వహించనున్నట్టు ఉత్సవ నిర్వాహకులు సమ్మెట్ల రామకృష్ణ తెలిపారు. కాకానినగర్, బుచ్చయ్య నగర్, కనక మహాలక్ష్మి నగర్, విమాన నగర్, వినోద్ నగర్, సాకేతపురం, దుర్గాపురం గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మ వారి దర్శనానికి రానున్నందున ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఆశీర్వదించండి..అండగా ఉంటా



కొండవాలు ప్రాంతంలో పర్యటిస్తున్న ఆడారి ఆనంద్ కుమార్



ఓటు అభ్యర్థిస్తున్న ఆడారి ఆనంద్ కుమార్

మల్కాపురం : 'వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి..అండగా ఉంటాను' అని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం జీవీఎంసీ 59వ వార్డు వాయుపుత్రకాలనీ కొండ ప్రాంతంలో పర్యటించారు. సామాజిక భవనం, రక్షణ గోడలు నిర్మించాలని జీవీఎంసీ 59వ వార్డు కొండవాలు ప్రాంత మహిళలు ఆడారి ఆనంద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయన స్పందిస్తూ వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని, అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. క్రాంతినగర్ ప్రాంతానికి చెందిన శ్రీనివాసరావు పుట్టుకతో అంధుడు. తల్లి సంరక్షణలో జీవనం గడుపుతున్నాడు. వివిధ కారణాలతో శ్రీనివాసరావుకు పెన్షన్ రావడం లేదు. దీంతో ఆ కుటుంబం ఆడారి ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్, పార్టీ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నంలో విస్తృత తనిఖీలు

గోపాలపట్నం: ఎన్నకల కోడ్ నేపథ్యంలో గోపాలపట్నం, ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు. డీసీపీ-2 ఎం. సత్తబాబు, ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి పర్యవేక్షణలో బాజి జంక్షన్, ఎయిర్‌పోర్టు జంక్షన్లలో వాహన తనిఖీలు నిర్వహించారు. కార్లు, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం, గంజాయి తరలింపుపై నిఘా పెట్టారు. సాధారణ పౌరులు ఎటువంటి ఆధారాలు లేకుండా నగదు తీసుకు వెళ్లకూడదని అధికారులు తెలిపారు. ఎయిర్‌పోర్టు సీఐ చక్రధరరావు, గోపాలపట్నం సీఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



బాజి జంక్షన్లో వాహన తనిఖీలు చేస్తున్న ఏసీపీ అన్నెపు నరసింహ మూర్తి

కార్మిక కుటుంబానికి అండగా ..

గోపాలపట్నం: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎన్‌ఏడీ ఉద్యోగి భైపతి కిరణ్ కుమార్ కుటుంబానికి నేవల్ ఆర్మమెంట్ సివిలియన్ ఎంప్లాయిస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అండగా నిలిచింది. ఆ కుటుంబానికి నేవెల్ ఆర్మమెంట్ డిపో యాజమాన్యం నుంచి రూ 25లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేసింది. మూడేళ్ల క్రితం విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కిరణ్ కుమార్ మృతిచెందాడు. యాజమాన్యం నుంచి రావలసిన సహాయం కోసం యూనియన్ తీవ్రంగా కృషి చేసింది. మూడేళ్ల తరువాత ఆ కృషి ఫలించింది. ఎన్‌ఏడీ మెయిన్ గేటు వద్ద గురువారం యూనియన్ ప్రధాన కార్యదర్శి సాలాపు మారయ్య, యూనియన్ నాయకులు ఆ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న కార్మిక సంఘ నేతలు

మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించిన పార్టీనే గెలిపిద్దాం

గోపాలపట్నం: మేనిఫెస్టో పవిత్ర గ్రంథంగా భావించిన వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్ ఈ బ్లాక్, ఎఫ్ బ్లాక్ ప్రాంతాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో గెలిచి ఇంట్లో కూర్చున్న నాయకుడికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆయనను ఇంట్లోనే కూర్చోబెట్టాలన్నారు. అందరికీ అందుబాటులో ఉన్న వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించుకుని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేనిఫెస్టోని మాయం చేసి మోసం చేశారన్నారు. పేదల పక్షపాతి అయిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జ్ గేదెల మురళీకృష్ణ, బండి దుర్గేష్, తెలుకల రమేష్, వైట్ రాజు, ఎలుసూరి వెంకట రమణ, ఊటపల్లి గోవిందు, మరిడయ్య, గొంతిన నాగరాజు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు

ఆడారి ఆనంద్ గెలుపే ధ్యేయం

సింథియా : వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని జీవీఎంసీ 62వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు కోరారు. ఈ మేరకు గురువారం 62వ వార్డు పరిధి దుర్గానగర్‌లో వార్డు మహిళా ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూరుశాతం అమలు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఆడారి ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న, కార్పొరేటర్ లక్ష్మణరావు

ఎన్నికల నియమావళి పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు

విశాఖ సిటీ: ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పరిశీలన, పర్యవేక్షణ కోసం ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు, నాలుగు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) బృందాలను నియమించారు. ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులపై ఎంసీసీ బృందాలు విచారణ చేపట్టి నివేదికను సమర్పించనున్నాయి. ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లను సిద్ధం చేశారు.

విశాఖ పశ్చిమ నియోజకవర్గం

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు

టీమ్-1	ఆర్.జి.వి.కృష్ణ	జోన్-5 జోనల్ కమిషనర్	9705086888
	జి.రాజారావు	ఏఎస్ఐ	9848867711
టీమ్-2	కె.హైమవతి	జోన్-8 జోనల్ కమిషనర్	9912349439
	ఐ.శ్రీనివాస్	హెచ్‌సీ	9848867711
టీమ్-3	ఎల్.బి.నాగలక్ష్మి	ములగాడ డీటీ	8978969327
	డి.చంద్రకళ	డబ్ల్యూహెచ్‌సీ	7989346266
ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు			
టీమ్-1	కె.వేణుగోపాల్	జోన్-5 ఎస్ఈ	7095349939
	బి.గోపీనాథ్	గోపాలపట్నం హెచ్‌సీ	8555834871
టీమ్-2	కె.రత్నాకర్	జోన్-5 ఏఈ	7989297955
	కె.శ్రీనివాసరావు	ఎయిర్‌పోర్ట్ ఏఎస్ఐ	7396158759
టీమ్-3	సి.శ్రీనివాస్‌రావు	అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్	8919902094
	పి.చిన్నారి	మల్కాపురం డబ్ల్యూహెచ్‌సీ	9010562993

మూల్యాంకన విధుల్లో వారికి మినహాయింపు ఇవ్వాలి

విశాఖ విద్య: పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన విధులకు ప్రత్యేక అవసరాల ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి ఇమండి పైడిరాజు కోరారు. ఈ మేరకు సంఘం నాయకులతో కలిసి గురువారం డీఈవో ఎల్.చంద్రకళకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా మూల్యాంకనం కేంద్రంలో తగిన మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులకు మూల్యాంకనం విధులను కేటాయించవద్దని, ఈ విషయంలో వారి అభ్యర్థనను పరిశీలించాలిన కోరారు. దీనిపై డీఈవో సానుకూలంగా స్పందించారని పైడిరాజు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దేముడు బాబు, డిప్యూటీ డీఈవో గౌరీ శంకర్ పాల్గొన్నారు.



డీఈవోకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఉద్యోగ విరమణ సత్కారం

సింథియా : ఏ రంగంలోనైనా అనుభవ పాఠాలు, చరిత్ర భావితరాలకు మార్గదర్శకాలుగా ఉంటాయని షిప్‌యార్డ్ గుర్తింపు ట్రేడ్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) నాయకులు గుర్దు శ్రీరామ్మూర్తి అన్నారు. వడ్డాది కనకరాజు (హెచ్‌ఓడీ), శ్రీనివాస్ (రిగ్గింగ్) ఉద్యోగ విరమణ సత్కార కార్యక్రమం యూనియన్ కార్యాలయంలో గురువారం జరిగింది. కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ ఇందిరాప్రియదర్శిని సంక్షేమ సంఘం నాయకులు వెంకటరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బోసు, కార్యదర్శి గణేష్, సురేష్, డివి రమణ, సీనియర్ నాయకులు ఆకుల ధర్మారావు, కే.శ్యామ్యూల్, మాజీ ఐఎన్‌టీయూసీ నాయకులు సూరిబాబు, ధనుంజయ్ పాల్గొన్నారు.

నేత్రపర్వంగా అప్పన్న తిరువీధి

సింహాచలం: సింహగిరిపై జరుగుతున్న సుదర్శన నారసింహ మహా యజ్ఞంలో భాగంగా గురువారం సాయంత్రం అప్పన్నకు సర్వజన మనోరంజని వాహనంపై తిరువీధి విశేషంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవిలను శోభాయమానంగా ముస్తాబు చేసి సర్వజన మనోరంజనిపై వేంజేపజేశారు. సాయంత్రం సింహగిరి మాడ వీధిల్లో నిర్వహించిన తిరువీధి నేత్రపర్వంగా సాగింది. స్వామికి ఘనంగా హారతి సమర్పించారు. సింహగిరి మాడ వీధులు జనసంద్రంగా మారాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళల కోలాట ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, అర్చకులు పెద్ద రాజు, రుత్వికులు, పారాయణదారులు నిర్వహించారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు వారణాసి దినేష్‌రాజ్ పాల్గొన్నారు.



సర్వజన మనోరంజని వాహనంపై ఉత్సవమూర్తులు



అప్పన్నకు తిరువీధి నిర్వహిస్తున్న స్థానాచార్యులు

ఒడిశా మద్యం స్వాధీనం

పరవాడ: మండలంలోని తానాంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో పరవాడ సీఐ ఎస్.బాలసూర్యారావు పర్యవేక్షణలో పోలీసులు బుధవారం రాత్రి దాడులు నిర్వహించారు. పెందుర్తికి చెందిన సుశాంత్ పాత్రో, కొత్తవలసకు చెందిన లంక గౌరీశంకర్ కలిసి తమ బొలెరో వాహనంలో ఒడిశా జిల్లా బరంపురం నుంచి ఒడిశా మద్యం 146 క్వార్టర్ సీసాలను తీసుకొని వస్తుండగా.. తానాం సమీపంలో పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు. దాడిలో లభ్యమైన మద్యం సీసాల విలువ రూ.19,194 ఉంటుందని, మద్యం సీసాలతో సంబంధం ఉన్న ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసి, వాహనాన్ని సీజు చేశామని సీఐ బాలసూర్యారావు తెలిపారు.



సీఐ బాలసూర్యారావు, సిబ్బంది స్వాధీనంలో 146 ఒడిశా మద్యం సీసాలు